

కవర్ స్టోరీ

# దుమ్ము దులిపేయ్..!

ఇల్లు మన భారతీయులకు ఓ నీడ మాత్రమే కాదు. స్వర్గం తర్వాతి స్థానం.
పూరిపాకల నుంచి అపార్టుమెంట్ల దాకా ఎన్ని మార్పులు వచ్చినా... ఇంటి మీద మన సెంటిమెంట్ మాత్రం మారలేదు.
కానీ, ఆ ఇల్లు ‘ఎంత సురక్షితం?’. ఇది గట్టిగా కట్టుకున్న నాలుగు గోడల గురించి కాదు.
సీసీ టీవీ, డోర్ కెమెరా లాంటి సాంకేతికత గురించీ కాదు. ఇంటి లోపల ఉన్న పరిస్థితుల గురించి!
లోలోపల పెరుగుతున్న కాలుష్యం, ఇంట్లో వాడుతున్న రసాయనాలు, గోడలపై పేరుకుపోయే దుమ్ము,
ఇండోర్ మొక్కలు... లాంటి ఎన్నో అంశాలు మన శారీరక, మానసిక ఆరోగ్యం మీద తీవ్రమైన ప్రభావం చూపించేవే.
ఇవేవో భయపెట్టాలని చెప్పుకొంటున్న విషయాలు కాదు.
కాస్త జాగ్రత్త తీసుకోమనే సూచన కోసమే!

... కె.ఎల్. సూర్య

